# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-04-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ఆంధ్రప్రదేశ్ ఓర్వకల్లులోని ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు సందర్శిస్తారు.**

**2. తెలంగాణలో జపాన్ కు చెందిన 'మారుబెనీ' సంస్థ పెట్టుబడులు పెట్టనుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి వెల్లడించారు.**

**3. వికసిత్ భారత్కల ను సాకారం చేయడంలో గ్రామాలు కీలకపాత్ర పోషిస్తాయని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.**

**4. ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**

**5. తెలంగాణలో భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూ భారతి లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.**

=========================

కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా గత సాయంత్రం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రికి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. కాగా ఈ రోజు ఓర్వకల్లు మండలంలోని పిన్నాపురం గ్రామం వద్ద గ్రీన్కో గ్రూప్ 2800 ఎకరాల్లో, 5,230 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును ఆయన ఈరోజు సందర్శిస్తారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం అహోబిలం క్షేత్రానికి చేరుకొని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకుంటారు. కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.

-------------------------

జపాన్ లో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అక్కడ సోనీ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నిన్న సందర్శించారు. సోని సంస్థ కు చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసి చర్చలు జరిపారు. హైదరాబాద్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. యానిమేషన్, గేమింగ్ రంగాల్లో అనుకూలతలను వివరించారు. అనంతరం ప్రముఖ జపాన్ కంపెనీ మారుబెనీ ప్రతినిధుల బృందం టోక్యోలో ముఖ్యమంత్రితో సమావేశమైంది.మొత్తం 600 ఎకరాల్లో వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడితో

పారిశ్రామిక వాడ  ఏర్పాటుకు మారుబెనీ సంస్థ  రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేసింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేన్నారు. దీని ద్వారా  సుమారు 30 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనిచెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు మారుబేని సంస్థ ముందుకు రావడం సంతోషం" అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు.

---------------------------

స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో  గ్రామ పంచాయతీలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయని ఉ పముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.  16వ ఆర్థిక సంఘం సమావేశం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్రంలో పాలనను బలోపేతం చేయడానికి, ఆర్థిక స్వావలంబనకు  సంబంధించిన సమగ్ర సిఫార్సులను 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగాడియాకు ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు అందజేశారని. డిజిటల్ పంచాయతీల నుంచి గుంతలు లేని గ్రామీణ రహదారుల వరకు, గ్రామ సభల నుంచి గోకులాల వరకు, మారుమూల ప్రాంతాల్లో స్థిరమైన మౌలిక సదుపాయాల కల్పన నుంచి సంపదను సృష్టించడం వరకు  గ్రామాలను అభివృద్ధి ఇంజిన్లుగా మారుస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర  మోదీ వికసిత్ భారత్‌కలను సాకారం చేయడంలో రాష్ట్రంలోని 13,371 గ్రామాలు కీలకపాత్ర పోషిస్తాయని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

---------------------------

ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు కృష్ణాజిల్లా వణుకూరులో  ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిన్న ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే  రైతుల ఖాతాల్లో  నగదు జమ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు  38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్  (35 సెకన్లు)

---------------------------

రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని 6వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియ బృందాన్ని సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు కోరారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తున్న ఆర్థిక సంఘం నిన్న తిరుపతిలో పర్యటించి పలువురు ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకూ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలివ్వాలన్నారు.  కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 50 శాతం వాటా ఇవ్వాలని కోరారు.  గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు కేంద్రం నుంచి నేరుగా నిధులు విడుదలయ్యేలా సిఫార్సు చేయాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

---------------------------

దేశవ్యాప్తంగా గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు ఈ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మానవాళి పాపపరిహారార్థం ఏసుక్రీస్తు తన జీవితాన్ని ధారపోశారు. శిలువపై ప్రాణత్యాగం చేశారు. ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా శిలువపై ప్రాణాలను అర్పించిన ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటున్నారు.  మరోవైపు  గుడ్

ఫ్రైడేని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లోని పాస్టర్లకు గౌరవవేతనం చెల్లించేందుకు 30 కోట్ల రూపాయల నిధులు విడుదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు గత ఏడాది మే నుంచి నవంబరు వరకు గౌరవవేతనాల చెల్లింపులకుగాను ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. పాస్టర్లకు గౌరవవేతనం కింద ఒక్కొక్కరికి నెలకు 5 వేల చొప్పున ప్రభుత్వం అందించనుంది.

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా లింగాలవలస, టెక్కలి ప్రాంతాల్లో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను గత సాయంత్రం ప్రారంభించారు. అలాగే లింగాలవలసలో 2.30 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ (37 సెకన్స్)

---------------------------

హైదరాబాద్ లో 450 ఎకరాల్లో ఐటీ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై ఆయన నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఐటీ కేంద్రం ఏర్పాటుతో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

---------------------------

తెలంగాణలో భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూ బారతి లక్ష్యమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని ఎంపిక చేసిన నాలుగు జిల్లాల్లో నిన్నటి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ లో జరిగిన భూభారతిపై అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. భూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడమే కాకుండా, రైతులకు భూమిపై పూర్తి హక్కులను కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును చేపట్టిందని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ (32 సెకన్లు)

=====================